Press Note
Date: **12-08-2021**

# డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయం, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్

ఈరోజు నిషేధిత CPI (మావోయిస్టు) పార్టీకి చెందిన Andhra Odisha Border Special Zonal committee (AOBSZC) ప్రాంతంలో పని చేస్తున్న కీలకమైన ఆరుగురు అజ్ఞాత మావోయిస్టులు (UG Cadre ) ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు.

## లొంగిపోయిన మావోయిస్టుల వివరాలు:

1) **చిక్కుడు చిన్నారావు @ సుధీర్**, పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సెక్రటరీ, డివిజనల్ కమిటీ సభ్యుడు (DCM) మరియు డివిజనల్ కమాండర్, 32 సంవత్సరాలు, N/o వాకపల్లి (V), R/o కొండ్రుంగు (V), పెదబయలు (M), విశాఖపట్నం జిల్లా.
రివార్డ్ - 5 లక్షలు, అజ్ఞాతంలో ఉన్న కాలం-15 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు -93

2) **వంతల వన్ను @ మహిత @ శైలు**, పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సభ్యురాలు (ACM). 25 సంవత్సరాలు, N/o సంపంగి గొంది (V), జీకే వీధి (M), విశాఖపట్నం జిల్లా
రివార్డ్- 4 లక్షలు, అజ్ఞాతంలో ఉన్న కాలం-10 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు -10

3) **మడకం సోమిడి**, పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సభ్యురాలు (ACM), 25 సంవత్సరాలు, D/o మడకం జోగా, W/o రణదేవ్ (DCM, Died in EOF), N/o దుర్గా (V), బీజాపూర్ జిల్లా, చత్తీస్ఘడ్.
రివార్డ్ - 4 లక్షలు, అజ్ఞాతంలో ఉన్న కాలం-11 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు-9

4) **మడకం మంగ్లు @ దీపక్**, దళ సభ్యుడు,గాజర్ల రవి @ ఉదయ్ (కేంద్ర కమిటీ సభ్యుడు) ప్రొటెక్షన్ టీమ్ సభ్యుడు, 21 సంవత్సరాలు, S/o మడకం సోమడ, బిరియ భూమి (V), బైరామ్ఘుడ్ (M), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్.
రివార్డ్- 1 లక్ష, అజ్ఞాతంలో ఉన్న కాలం- 6 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు - 9

5) **పోయం రుకిని @ రింకీ**, PM, కలిమెల ఏరియా కమిటీ సభ్యురాలు, 18 సంవత్సరాలు, D/o పోయం విజ్జా, N/o మావాడ (V), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.

రివార్డ్-1 లక్ష, అజ్ఞాతంలో ఉన్న కాలం - 3 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు- 3.

6) **సోడి భీమే, PM,**వయస్సు 18 సంవత్సరాలు, D/o సోడి బుద్ర, N/o కోయలా (V), బీజాపూర్, ఛత్తీస్‌గఢ్.

రివార్డ్- 1 లక్ష, అజ్ఞాతంలో ఉన్న కాలం- 6 సంవత్సరాలు, పాల్గొన్న నేరాలు- 3.

## I. చిక్కుడు చిన్నారావు @ సుధీర్, పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సెక్రటరీ, డివిజనల్ కమిటీ సభ్యుడు (DCM) మరియు డివిజనల్ కమాండర్, AOBSZC.

చిక్కుడు చిన్నారావు @ సుధీర్, 32 సంవత్సరాలు, S/o బాలన్న, కొంధు (PTG) కులం, పెద్దబైలు మండలం, విశాఖపట్నం జిల్లా. బాకూరి వెంకట రమణ @ గణేష్ (SZCM) ప్రభావంతో సుధీర్ ప్రేరేపించబడి2007 లోజన మిలీషియాగా చేరాడు. 2007 నుండి 2008 వరకుఅతను కొండ్రమ్ ప్రాంతంలో జన్ మిలీషియాగా పనిచేశాడు. 2008 లోపాడేరులో అరెస్టు అయి, మార్చి 2009 లో జైలు నుండి విడుదలయ్యాడు. మార్చి 2009 నుండి 2010 వరకుకొండ్రమ్‌లో ఉంటూ సానుభూతిపరుడిగా పనిచేశాడు. 2011 లోఅతనికి పార్టీ సభ్యత్వం ఇవ్వబడింది. 2011 నుండి 2012 వరకుఫుల్ టైమర్‌గా ఉంటూ,RPC సభ్యుడిగా పనిచేశాడు. 2013 లోఫుల్ టైమర్‌గా పెదబయలు దళములో చేరాడు. 2014 లో ACM గా ప్రమోట్ అయ్యాడు. డిసెంబర్ 2016 లో DCM గా ప్రమోట్ అయ్యాడు.

### పాల్గొన్న నేరాలు (93)

**హత్యలు (14)**

**పాల్గొన్న ఎదురు కాల్పులు (11)**

**మందు పాతరలు పేల్చిన ఘటనలు (07)**

**2013 పంచాయితీ ఎన్నికల్లో చేసిన నేరాలు (03)**

**ఇతర నేరాలు (53)**

## II. వంతల వన్ను @ మహిత @ శైలు, పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సభ్యురాలు (ACM).

వంతల వన్ను @ మహిత, 25 సంవత్సరాలు, D/o కేశవ రావు, కొండు (PTG), కొండ్రుం గ్రామం, ఇంజారీ పంచాయితీ, పెదబయలు మండలం, విశాఖపట్నం జిల్లా. 2014 సంవత్సరంలో, ఆమె జాంబ్రి (Ex-DCM, Died) ప్రభావంతో జన మిలీషియా సభ్యురాలిగా చేరింది మరియు గాలికొండ దళంతో తిరిగింది. 2015 లో పార్టీ సభ్యత్వం ఇవ్వబడింది మరియు 2015 నుండి 2017 వరకు అక్కిరాజు హరగోపాల్ @ ఆర్.కె (కేంద్ర కమిటి సభ్యుడు) ప్రొటెక్షన్ టీమ్‌లో పనిచేసింది. 2017 లో ఆమె ఎసిఎమ్ (ACM)గా ప్రమోట్ అయి, అప్పటి నుండి ఆమె పెదబయలు -కోరుకొండ ఏరియా కమిటీలో పని చేస్తోంది.ఆమె స్థానిక కొందు తెగకు చెందడం వల్ల, విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలలోని గ్రామాలు మరియు స్థానిక ప్రజల్లో బలమైన పట్టు ఉంది.

**పాల్గొన్న నేరాలు-10**

**హత్యలు-02**
**ఎదురు కాల్పులు(04)**
**ఇతర నేరాలు (04)**

## III. మడకం సోమిడి, ఏరియా కమిటీ సభ్యురాలు(ACM), పెదబయలు-కోరుకొండ ఏరియా కమిటీ సభ్యురాలు (ACM).

మడకం సోమిడి, ACM, పెదబయలు - కోరుకొండ AC, వయసు 21 సంవత్సరాలు, D/o లేటు మడకం సోమడ, దుర్గా (V), బైరామ్‌ఘుడ్ (M), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.

2009 లో గంగలూరు ఏరియా కమిటీ సభ్యురాలు సీతే ప్రోద్బలంతో బాలల సంఘంలో చేరింది. 2010 లో పార్టీ సభ్యత్వం పొంది మిలిటరీ ప్లటూన్ (PL) నం.26 లో 3 నెలలు పని చేసింది. తరువాత AOBSZC కి బదిలీ చేయబడింది. 2010 నుండి 2013 వరకు నారాయణపట్న ACలో పని చేసింది. 2014 నుండి 2018 వరకు RK (CCM) ప్రొటెక్షన్ టీమ్‌లో పనిచేసింది. 2016 లో ACM గా ప్రమోట్ అయింది.

**పాల్గొన్న నేరాలు-04:**

**హత్య: (01)**
**ఎదురు కాల్పులు (05):**

## IV. మడకం మంగ్లు @ దీపక్, దళ సభ్యుడు,ఉదయ్ (కేంద్ర కమిటీ సభ్యుడు) ప్రొటెక్షన్ టీమ్ సభ్యుడు, AOBSZC.

మడకం మంగ్లు@ దీపక్, పార్టీ సభ్యుడు (PM), ఉదయ్ (కేంద్ర కమిటీ సభ్యుడు) ప్రొటెక్షన్ టీమ్, వయసు 21 సంవత్సరాలు, S/o లేట్ మడకం సోమడ, బిరియ భూమి (V), బైరామ్‌ఘుడ్(M), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.

2014 లో అతను దస్రు ప్రేరణతో బాలల సంఘంలో చేరి, 2016 వరకు పనిచేశాడు. 2017 లో బైరామ్‌గఢ్ ఏరియా కమిటి ఇంచార్జ్ అశోక్ (DCM)ప్రోద్బలంతోపార్టీ సభ్యుడిగాచేరి బైరామ్‌గఢ్ AC 13 వ ప్లాటూన్‌లో పనిచేశాడు. డిసెంబర్ 2019 లో, AOB కి బదిలీ చేయబడి, అప్పటి నుండి ఉదయ్ (CCM) ప్రొటెక్షన్ టీములో పని చేస్తున్నాడు.

**పాల్గొన్న నేరాలు (ఎదురు కాల్పుల ఘటనలు): (09)**

## V. పోయం రుకిని@ రింకీ, PM, కలిమెల ఏరియా కమిటీ సభ్యురాలు, AOBSZC.

పోయం రుకిని @ రింకీ, పార్టీ సభ్యురాలు, కలిమెల AC, వయస్సు 18 సంవత్సరాలు, D/o పోయం విజ్జా, N/o మావాడ (V), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.

2015 లో బైరామ్‌ఘుడ్ AC (బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్) లో జన మిలీషియా సభ్యురాలిగా చేరి 2019 వరకు కొనసాగింది. 2019 లో ఆమెకు మంగు DCM నేతృత్వం వహిస్తున్న బైరామ్‌ఘుడ్ AC లో పార్టీ సభ్యత్వం ఇవ్వబడింది. ఏప్రిల్ 2021 లో - ఉదయ్ (CCM) ఆమెను ఛత్తీస్‌గఢ్నుండి 18 మంది ఇతర కేడర్‌లతో పాటు AOB కి తీసుకువచ్చాడు. AOB కి వచ్చాక కలిమెల దళానికి కేటాయించబడింది (కలిమెల దళాన్ని పునర్నిర్మించే వ్యూహం లో బాగంగా).

**పాల్గొన్న నేరాలు (ఎదురు కాల్పుల ఘటనలు): 03**

## VI. సోడి భీమే, పార్టీ సభ్యురాలు, కలిమెల ఏరియా కమిటీ, AOBSZC.

సోడిభీమే, పార్టీ సభ్యురాలు, కలిమెల AC,వయస్సు 18 సంవత్సరాలు, D/o సోడి బుద్ర, N/o కోయలా(V), బీజాపూర్, ఛత్తీస్‌గఢ్.

2015 లో జన్ మిలీషియా(బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్) గా చేరారు. 2016 లో బాదల్, 26$^{th}$ప్లటూ  మాండర్ (DKSZC), ప్రోద్బలంతో పార్టీలో చేరి 2019 వరకు పని చేసింది. జనవరి

2020 నుండి మార్చి 2021 వరకు DKSZC ప్రాంతంలో దర్భ డివిసిలో (Dharba DVC) పనిచేసింది. ఏప్రిల్ 2021 లో ఉదయ్ (CCM) 18 మంది ఇతర కేడర్‌లతోపాటు ఆమెను ఛత్తీస్‌గఢ్ నుండిAOB కి తీసుకువచ్చాడు.AOB కి వచ్చాక ఆమె కలిమెల దళానికి కేటాయించబడింది(కలిమెల దళాన్ని పునర్నిర్మించే వ్యూహం లో బాగంగా).

**పాల్గొన్న నేరాలు (ఎదురు కాల్పుల ఘటనలు 03)**

**పైన తెలిపిన ఆరుగురు మావోయిస్టులు లొంగిపోవడానికి గల కారణాలు:**

- స్థానికంగా ప్రజల మద్దతు లేకపోవడం.
- స్థానిక ఆదివాసీల నుండి దళాల్లోకి రిక్రూట్మెంట్ లేకపోవడం.
- మైదాన ప్రాంతాల నుండి వచ్చిన మావోయిస్టు నాయకులు స్థానిక ఆదివాసీ క్యాడర్ పై వివక్షత చూపడం.
- మావోయిస్టు సిద్ధాంతంపై వున్న భ్రమలు తొలగిపోవడం.
- మారుమూల ప్రాంతాలలోగిరిజనుల కోసం పోలీసు చేస్తున్న సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాలు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆకర్షణీయమైన సరెండర్ మరియు పునరావాస పాలసీ.
- AOBSZC ప్రాంతంలోని పోలీస్ క్యాంపులు అభివృద్ధి కేంద్రాలుగా పనిచేస్తూ వుండటం వలన వ్యూహాత్మక ప్రాంతాల్లో పార్టీ యొక్క మాస్ బేస్ గణనీయంగా తగ్గడం.
- కటాఫ్/AOB లోప్రస్తుతం మావోయిస్టు (పార్టీ) ఉద్యమం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటూ, ఉద్యమ ప్రాంతం కుచించబడి, ప్రజలపై/స్థానిక ఆదివాసీలపై మావోయిస్ట్ పార్టీప్రభావం ఏ మాత్రం చూపలేకపోవడమే కాక ఉద్యమ పునర్నిర్మాణానికి అవకాశం లేకపోవడం.
- మారుమూల గిరిజన ప్రాంతాలల్లో విస్తృతంగా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు

**AOB లో మావోయిస్టు ఉద్యమం- ప్రస్తుత పరిస్థితి:**

- గత రెండు ఏళ్లలో AOB లో మావోయిస్టు పార్టీ ఉద్యమం తీవ్రమైన గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటోంది, మావోయిస్టు ఉద్యమం కేవలం విశాఖపట్నం

మరియు తూర్పుగోదావరి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనది.

- గత రెండేళ్లలో AOB లో పనిచేస్తున్న మావోయిస్టుల సంఖ్య 140 నుంచి 60 కు తగ్గింది.
- AOB లో మావోయిస్టు పార్టీ యొక్క మిలిటరీ సామర్థ్యం రెండు కంపెనీల (50 సభ్యులు) నుంచి చిన్న ప్లటూన్ (10 సభ్యులు) స్థాయికి రెండేళ్ళలో తగ్గుముఖం పట్టింది.
- గతంలో ఏవోబీలో 8 (కలిమెల దళం, గాలికొండ-కోరుకొండ దళం, పెదబయలు దళం, బయపరిగూడ దళం, గుమ్మ/కటాఫ్ దళం, నందాపూర్ దళం, నారాయణపట్న దళం, కాఫీ దళం) ఏరియా కమిటీలు పనిచేసాయి, ప్రస్తుతం వాటి సంఖ్య 4 ఏరియా కమిటీలకు తగ్గింది. (గాలికొండ దళం, పెదబయలు-కోరుకొండ దళం, బయపరిగూడ దళం, గుమ్మ/కటాఫ్ దళం )
- ప్రస్తుతం AOB లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు పని చేస్తున్నారు (అక్కిరాజు హరగోపాల్ @ RK & Uday CCMs).
- మావోయిస్టులు ఇన్ఫార్మర్ల పేరిట చేస్తున్న ఆదివాసి హత్యలు, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం వలన ప్రజలలో మావోయిస్టుల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడి త్వరితగతిన ప్రజల మద్దతు కోల్పోతోంది.
- ఏవోబీలో కటాఫ్ ఏరియాను గెరిల్లా-బేస్ గా తయారు చేయాలనే మావోయిస్టు పార్టీ వ్యూహానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది.
- స్థానిక ప్రజల నుండి రిక్రూట్మెంట్ తగ్గిపోవడం వల్ల మావోయిస్టులు ఛత్తీస్గఢ్ నుండి క్యాడర్లను AOBSZC కి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు, అయితే AOB లో వారికి ఎదురౌతున్న భాషాపరమైన ఇబ్బందుల వలన ఇక్కడ పనిచేయడం కష్టమై ఛత్తీస్గఢ్ కి పారిపోతున్నారు. (2021 మే నెలలో

ఉదయ్ (కేంద్ర కమిటీ సభ్యుడు) ఎనిమిది మంది కొత్త చత్తీస్గడ్ క్యాడర్లను AOB కి తీసుకువచ్చాడు).

- ప్రజల మద్దతు లేకపోవడం వలన గ్రామస్థాయి నిర్మాణాలు ( జనతన సర్కార్ లు) దాదాపుగా నిర్వీర్యం అయిపోయాయి.
- మారుమూల ప్రాంతాలలో పెరిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్, రోడ్డు సదుపాయాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వలన స్థానిక ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుతున్నాయి.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్ మరియు పునరావాస విధానం వలన చాలా మంది మావోయిస్టు క్యాడర్లు జన జీవన స్రవంతిలో కలవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.
- విశాఖపట్నం జిల్లాలో గడిచిన మూడు నెలల్లో జరిగిన 04 ఎదురు కాల్పుల ఘటనల్లో 06 మంది ముఖ్యమైన మావోయిస్టులు చనిపోయారు. (DCM-2, ACM-1, PMs-3).

- గత రెండు సంవత్సరాలలో AOB లో జరిగిన ఎదురుకాల్పుల, అరెస్టులు, ముఖ్య మావోయిస్టు నేతల సరెండర్ల వలన మావోయిస్టు ఉద్యమం తీవ్రమైన వెనకబాటుకు గురైంది. వాటి వివరాలు....
    - 11 ఎదురు కాల్పుల ఘటనల్లో ముగ్గురు DCM లతో సహా 14 మంది ముఖ్యమైన మావోయిస్టు క్యాడర్లు మరణించారు.
    - ఒక రాష్ట్ర కమిటీ సభ్యుడు (SZCM) మరియు ఒక DCM తో కలిపి, ఆరు మంది మావోయిస్టు క్యాడర్లు అరెస్టు అయ్యారు.
    - ఒక రాష్ట్ర కమిటీ సభ్యుడు (SZCM), ముగ్గురు DCM లతో కలిపి 32 మంది క్యాడర్ సరెండర్ అయ్యారు.

## గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు:

- యాజమాన్య హక్కులు అంటే RoFR (అటవీ హక్కుల గుర్తింపు) 3.06 లక్షల ఎకరాల అటవీ భూమికి సంబంధించి 1.53 లక్షల మంది లబ్ధిదారులకు @ 2 ఎకరాల లబ్ధిదారునికి అందించబడింది.
- 19919 గిరిజన కుటుంబాలకు 31155 ఎకరాల DKT భూమి (అటవీ భూమి కాకుండా) పట్టాలు ఇవ్వబడుతున్నాయి.
- వ్యవసాయ, ఉద్యానవన, గిరిజన సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా వాణిజ్య పంటలు పండించడానికి గిరిజనులకు ఆర్థిక సహాయం.
- రైతు భరోసా, పెన్షన్, వాహన మిత్ర, అమ్మ వోడి, విద్యా దీవెన మొదలైన సంక్షేమ పథకాల కోసం 18.40 లక్షల మంది గిరిజనులకు 2136 కోట్లు జమ అయ్యాయి.
- పాడేరులో వైద్య కళాశాల నిర్మాణం
- కురుపాంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం
- సీతంపేట, పార్వతీపురం, దోర్నాల, బుట్టాయగూడెం మరియు రంప చోడవరం వద్ద గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు
- 77 గిరిజన మండలాలకు YSR సంపూర్ణ పోషన ప్లస్, 8320 అంగన్ వాడీ కేంద్రాలు 3.8 లక్షల లబ్ధిదారులకు వర్తిస్తాయి
- మెరుగైన కనెక్టివిటీ, రోడ్ల మెరుగుదల, తాగునీటి సదుపాయం మరియు ఆరోగ్యం కోసం 53700 కోట్లను GOI అందించింది
- 10 లక్షల నుండి 1 కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు
- YSR చేయూత- 75000/- ST కార్పొరేషన్ ద్వారా 45 మరియు 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ST మహిళలకు రూ
- పేద ST విద్యార్థులందరికీ 100% ఫీజు చెల్లింపు
- బోరు బావులను ఉచితంగా తవ్వడం
- YSR పెళ్లికానుక - ప్రతి ST వధువుకు 1,00,000 రూ
- ప్రతి ST కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- అమ్మ వోడి: పిల్లలను స్కూళ్లకు పంపడం కోసం తల్లులు 15000/- పొందుతారు
- జగనన్న YSR బడుగు వికాసం: పారిశ్రామిక విధానం SC/ ST - ఆర్థిక ప్రోత్సాహకాలు, పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు మరియు ఇతర ప్రయోజనాలను అందిస్తుంది
- YSR విద్యోన్నతి - సివిల్ సర్వీసెస్ కోచింగ్ వైపు 9 నెలలకు నెలకు 10000

- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ - నైపుణ్యాలను పెంచడం కోసం
- సమగ్ర కాఫీ ప్రాజెక్ట్

శ్రీ డి.గౌతం సవాంగ్, IPS, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్, అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు లొంగిపోవాలని పిలుపునిస్తూ, ప్రభుత్వ సరండర్ మరియు పునరావాస పాలసీ వల్ల కలిగే ప్రయోజనాలు పొందాలని కోరారు.మావోయిస్టు సిద్ధాంతం మూలన పడిందని అది ప్రస్తుత సమాజానికి ఎందుకూ పనికి రాదని తెలియజేసారు. ఛత్తీస్‌గఢ్ నుండిAOB కి వచ్చిన క్యాడర్లు మావోయిస్టు పార్టీ నుండి బయటకు రావడానికి ప్రయత్నిస్తున్నారని, అయితే వారికి భాషా పరమైన ఇబ్బందులు, AOBప్రాంతంపై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిసిందని, వారు పోలీసులను ఆశ్రయించడంలో ఎలాంటి భయాలకు లోను కావద్దని చెబుతూ,స్తానికుల సహాయంతో ఏదైనా సమీప పోలీసు స్టేషన్ ను సంప్రదించి పోలీసుల సహకారాన్ని పొందవచ్చని మరియు లోనిపోయే మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా అందె వేసులుబాట్లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,**

**ఆంధ్రప్రదేశ్.**